BHARATH SAMACHAR DIGITAL

2, నవంబర్ 2026, సోమవారం భారత్ సమాచార్

చినకొండేపూడిలో కూటమి అభ్యర్థుల ఇంటింటా ప్రచారం



భారత్ సమాచార్, తూర్పు గోదావరి జిల్లా: సీతానగరం మండలం చినకొండేపూడి గ్రామంలో కూటమి అభ్యర్థులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీతానగరం మండల ఎంపీపీ అభ్యర్థి గద్దె మాధవి, చినకొండేపూడి MPTC-1 అభ్యర్థి చిడిపి గోపి గ్రామంలోని ఇళ్లకు వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు.



సీతానగరం మండల ఎంపీపీ అభ్యర్థిగా గద్దె వెంకటకృష్ణ చౌదరి సతీమణి గద్దె మాధవి పోటీ చేస్తుండగా, చినకొండేపూడి MPTC-1 అభ్యర్థిగా చిడిపి గోపి ఎన్నికల బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరూ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టి ఓటర్లను కలిశారు.



ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar